'ఇచ్చట జాతకాలు చూడబడును' అన్న బోర్డులు మీకు చాలాచోట్ల కనిపిస్తాయి. కానీ ఆ బోర్డులకూ, మా ఇంటి వసారాలో కుడివేపుగావున్న గదిలో వీధివేపుకు, బయట వేళ్ళాడుతున్న ఈ బోర్డుకూ హస్తిమశకాంతర భేదం వుంది.

ఆ బోర్డులన్నీ పాండీ బజారులో హమీదియా హోటలుకు దగ్గర్లో ఫుట్‌పాత్‌కు కుడి ఎడమల కనిపిస్తాయి లేకపోతే విజయవాడలో ఎస్కిమో హోటలుకు అటువైపున మురికికాల్వ గట్టుమీద కనిపిస్తాయి. అవన్నీ చిన్న చిన్న బోర్డులు. ప్రతీ బోర్డుమీదా ఓ చెయ్యి గుర్తు. ఆ చెయ్యి పక్కన వో రంగుల పటం. పటం పక్కన కాసిని కవిలె కట్టలు. కట్టలకు పక్కనే లుంగీలు కట్టుకునో, బిళ్ళగోచీలు బిగించో, నొసటన విభూతి రేకలు దిద్దుకుని కళ్ళలు నములుతూ కనిపించే గారపళ్ళ నల్లమనుష్యులు. ఆ మనుష్యుల మెళ్ళల్లో తాయెతుల నల్లతాళ్ళు. చేతులకు దండ కడియాలు. వేళ్ళకు ఆడామగా దేవతల ఉంగరాలు. ఇట్లా అసలు వుండనే వుండదు మా ఇంటి వసారా ముందుగదిలో.

అసలు ఆ గది ఎవరికీ అద్దెకు ఇవ్వాలని లేదు నాకు. నాకున్న నలుగురమ్మాయిలకూ ఇవ్వాళో, రేపో కాకపోతే ఎల్లుండో పెళ్ళిళ్ళయిపోతాయి అల్లుళ్ళొస్తారు వాళ్ళు ఒకళ్ళ తర్వాత ఒకళ్ళుగా మా ఇంటికి రాకపోకలు ప్రారంభిస్తారు. "ఇంట్లోవున్న ఆ వొక్కగదీ వాళ్ళకు కావాలె; మన పునస్సంధాన మహోత్సవం మా బాప్మ ఆ గదిలోనే జరిపించిందీ, అది మనకు అచ్చొచ్చిన గదీ. రేపో మన అమ్మాయిలుకూడా అక్కడే నీళ్ళు పోసుకోవాలీ!" అని నేను మా ఆవిడ చెవిన ఇల్లు కట్టుకుని చెప్పాను.

"మీకేం తెలీదుపోండి" అని ఒక్క విదలింపు విదిలించింది నన్ను "ఆ గదే కాదు, ఆ గదికి వెనకాలవున్న సామాన కొట్టుకూడా అద్దెకిచ్చేస్తున్నాను! రెండూ కలిపితే వంద రూపాయలకుపైగా అద్దె వస్తుంది!"

"అంత అద్దెయిచ్చే తలకు మాసిన వాడెవడే?"

"తలకు మాసినవాడో, తలకాయలు మార్చేవాడో, ఎవడైతే మనకేం? మనకు కావలసింది అద్దె ఇస్తానంటున్నాడత గాడు — సరిపోలా?"

ఆవిడ కళ్ళలోకి ఎర్రజీర వచ్చింది. మొగంలోకి విసుగుదల ప్రవేశించింది. బజారుకుపోయి మల్లెపూలు కొనుక్కొచ్చాను. అయినా ఆ ఎర్రజీర తగ్గలేదు.

"సినిమాకు వెళ్దామా?" మా ఆవిడకు సినిమా అంటే పంచప్రాణాలు. మా పెళ్ళైన కొత్తలో. అదో అముదం "ఈ ఖర్చు రోజుల్లో. గుర్రాలా ఎదిగిపోయిన ఆడపిల్లలకు ఎంతపోసి మొగుళ్ళను కొనవలసి వస్తుందిరా భగవంతుడా అని నేను దిగులుపడి చస్తుంటె సినిమాలకూ, షికార్లకూ తిరుగుదామంటారేమిటీ — మీకు మతిగానీ పోలేదుగదా?"

ఆవిడ చెప్పినట్టు ఆ వసారాగది నాటాలోకి అద్దెకు వాళ్ళద్దగ్గిర ప్రవేశపెట్టటానికి వొప్పుకున్న తర్వాతగాని నా మతి సరిగానే వున్నట్లు ఆవిడకు నమ్మకం చిక్కలేదు.

వాళ్ళిదరూ ఆలూ, మగలు-హజ్‌బెండ్ అండ్ వైఫ్ అట్లా అని వాళ్ళే చెప్పారు. అతని పేరు కాలభైరవశాస్త్రి మనిషి ఎంత సాధువో!! అతణ్ణిచూస్తే జాతకాలు

---

నలభై నాలుగేళ్ళ నా జీవితంలో "కరుణ. పాపం పడగనీడ. దైవోపహతులు. చీకట్లో చిరుదీపం. ఒక సబల కథ తెలుగు తల్లీ-కళ్ళు మూసుకో!" వంటి నవలలూ, "పద్మవ్యూహం, జీవితమే ఒక స్వప్నం. విపర్యయం" వంటి నాటకాలూ వందకి పైగా కథానికలూ, రెండు పదుల నాటికలూ, కొందరి జీవిత చరిత్రలూ ఎన్నో విమర్శన వ్యాసాలూ ప్రచురించాను భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఒక కళాకారుల బృందానికి నేతృత్వం వహించి మధ్యధరా సముద్రం ప్రాంతంలో వున్న పన్నెండు దేశాల్లో తెనుగువాణిని వినిపించి వచ్చాను తిరిగివచ్చిన పిదప ఆ పర్యటనానుభవాలను ఆంధ్రజ్యోతి దినపత్రికలో ధారావాహికంగా ప్రచురించాను. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి ఎన్నికైన సభ్యుణ్ణి. అకాడమీకి ఆధునిక సాహిత్య ప్రక్రియల సలహా సంఘ సభ్యుణ్ణి. పశ్చిమ గోదావరి జిల్లా రచయితల సంఘానికి ఉపాధ్యక్షుణ్ణి. రోటరీ జిల్లా 315 లో ప్రముఖ స్థానం వుంది.



పశ్చిమ గోదావరి జిల్లా అధికార భాషా సంఘ సభ్యుణ్ణి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో సమకాలీన ప్రసిద్ధ తెలుగు నవలా రచయితలపై పరిచయ వ్యాసాలు వారం వారం ఇటీవలనే ప్రచురితమయ్యాయి. ఏలూరులో సెయింట్ థెరీసా కాలేజీలో గత ఇరవై ఏళ్ళుగా ఆంగ్ల శాఖాధిపత్యం—ఈ సంవత్సరమే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో—ప్రసిద్ధ ఆంగ్ల రచయిత్రి "అనితా దేశాయ్"ను గురించీ, ఆధునికాంధ్ర కవిత్వంపై పాశ్చాత్య రసప్రభావాన్ని గురించీ-పరిశోధన ఉపక్రమించాను పుట్టింది బాపట్ల తాలూకా రేటూరులో. పెరిగింది గద్వాల సంస్థానంలో, స్థిరపడింది గోదావరీ మండలంలో. నా శ్రీమతి రుక్మిణీదేవి కథలూ, నవలలూ, వ్యాసాలూ వ్రాసి ప్రాచుర్యం సంపాదించుకొంటున్న నా మొదటి విమర్శకురాలు. మా అమ్మాయి కుమారి లలితాకళ్యాణి కూడా కథలు వ్రాసి ప్రచురించింది. ఇద్దరు మొగపిల్లలు. ఇంకా వాళ్ళ చదువులు పూర్తి కాలేదు. జీవితంలో కొంత సాధించానన్న సంతృప్తివుంది. ఇంకా చాలా దూరం పరిశ్రమిస్తూ సాగిపోవాలనే బలీయమైన కోరికా వుంది.

—కొండముది శ్రీరామచంద్రమూర్తి

# జాతక కథ

## కొండముది శ్రీరామచంద్ర మూర్తి




...ప్పేవాళ్ళు ఇన్ షర్ట్ వేసుకుంటేనే ...వుంటుం దనిపిస్తుంది. త్రీ ఫైవ్స్ సిగరెట్టు అతనినోట్లో వున్నప్పుడే అందంగా కాలుతుంది. ఆ అమ్మాయిని చూసినప్పు

డల్లా ఆ అమ్మాయి బుగ్గలు వున్నాయా, తుని తమలపా... వున్నాయా? అన్న [illegible] టుంది. ఆ అమ్మా[illegible]

మా ఇంటికి వచ్చింది. మొగట్లో ఇద్దరూ అస్తమానూ కువకువలాడుకుంటూ తమ వాటాలోనె కాలక్షేపం చేసేవాళ్ళు ఓ నెల రోజులు పోయింతర్వాత ఏటి గట్టున వున్న తోటల్లోకి షికారు వెళ్ళేవాళ్ళు సాయంకాలాలు. ఇంకో నెల పోయింతర్వాత ఆ అమ్మాయిని ఇంటోనే వదిలిపెట్టి అతను వీధిలోకి వెళ్ళడం మొదలెట్టాడు- వంటరిగా, అటూయిట్లూ ఆకలిగా చూస్తూ.

"ఏమండీ! మీరు [illegible] దాటింది అద్దె [illegible] అటా బెలం కొట్టిన [illegible] ండా [illegible] అడగండీ!"



మనం "బార్బరిజం" నుంచి బయటపడలేదు. అందుకే మనలో నిమ్న జాతులున్నట్లు ఒప్పుకొని వారిని ఉద్ధరించడానికి గర్విస్తున్నాం.

* * *

ధనికులు గాంధీగారి మాటనమ్మి తమకున్న సంపద యావత్తూ పేదలదేననీ, తాము ధర్మకర్తలమనీ లక్ష సంవత్సరాలు అనుకున్నా ఈ అసమానత పోదు.

* * *

పోలీసులు శాంతి భద్రతలు కాపాడటానికి కావచ్చు. కానీ వారు కాపాడే శాంతిగాని, భద్రతగాని అనాథులవి కావు.

* * *

ఎటునుంచి వస్తున్నామో తెలిస్తే తప్ప ఎటు పోవాలో తెలియదు. దిక్కు తెలియనివాడికి గమ్యం వుండదు. నిర్దిష్టమైన భవిష్యత్తు కోసం కృషిచేసే వాళ్ళకు గతం తెలియాలి.

* * *

మతాలన్నీ ఒకటేనన్నవాళ్ళు మత మూఢులు. మతాలు ఏకం కావలసిన జనాన్ని విడగొట్టడమేగాక, పూర్తిగా నిరుపయోగమైన విశ్వాసాలను అమలులో వుంచుతాయి.

* * *

ఉపదేశం మన వ్యక్తిత్వాన్ని పరాభవిస్తుంది ఆలోచన రేపే గుణం వ్యక్తిత్వాన్ని నిద్ర లేపుతుంది.

* * *

సాహిత్యం జీవిత వృక్షానికి పూసే పువ్వు.

* * *

సమాజంలో అసహాయంగా వున్నవారిలో చైతన్యమూ, బెదిరి వున్నవాళ్ళకు ధైర్యమూ వ్యక్తిత్వం కోల్పోయిన వాళ్ళకు వ్యక్తిత్వమూ ఇవ్వడంకన్న రచయిత తన రచనలద్వారా చేయగల ఉత్తమమైన పని ఏమన్నా ఉందా?

మూలం :

—కొడవటిగంటి కుటుంబరావు

సేకరణ :

—ఈదుపల్లి

మా ఆవిడ కళ్ళల్లోకి మళ్ళీ ఎర్రజీర వచ్చింది.

మా పెద్దమ్మాయి పెద్దమనిషైన రోజున బజారునుంచి ఏవేవో తెమ్మని ఓ జాబితా రాసిస్తే, ఆ రోజున జేబులో డబ్బు లేక, అప్పిచ్చేనాథుడు దొరకక ఆ జాబితాను నేనే అవతల పారేసి "ఎక్కడో పోయిందే, సర్లే రేపొద్దున చూద్దాంలే!" — అని నంగినంగిగా జవాబుచెప్తే, అప్పుడు చూశాను ఎర్రజీరను ఆమె కళ్ళల్లో.

ఆ ఎర్రజీరంటే నాకు తగని భయం. అందుకే భైరవశాస్త్రి దగ్గరకు వెళ్ళి "ఏమోయ్, నీ పదతేం బావోలేదు. నీకేం ఉద్యోగమో తెలీదు. సరే ఏదో ఉద్యోగం! ఏ ఉద్యోగమైతే నాకేం? — నా అద్దె డబ్బులు నా మొహాన పారేసెయ్ — పెద్దమనిషివనిపించుకో!" అన్నాను అథార్టీగా.

గది కిటికీకి అప్పుడతను ఓ బోర్డు బిగిస్తున్నాడు. ఎలిమెంటరీ స్కూల్లో కనిపించే స్టాండింగ్ బ్లాక్‌బోర్డంత వుంది. ఆ బోర్డు మీద నవగ్రహాల బొమ్మలు వున్నాయి. వాళ్ళ వాళ్ళ స్థానాల, శుభాశుభ ఫలితాల వివరాలున్నాయి.

"ఇదేమిటోయ్, ఈ బోర్డేమిటీ? దీన్నిక్కడ కట్టున్నావేం?.... నీకుగాని జాతకం చూడ్డంగాని రాదుకదా?"

"వచ్చు!" ముక్తసరిగా అన్నాడు.

"నా అద్దె...!"

"ఇస్తానుండండి!" అతను లోపలకు వెళ్ళి, వో పావుగంట తర్వాత బయటకు వచ్చాడు. లోపలనుంచి అతని భార్య సన్నగా ఏడుస్తోంది. అతనికళ్ళు ఎర్రబారి వున్నాయి. అతని గుప్పిట్లో నల్లపూసల మంగళసూత్రం గొలుసు వుంది. దాన్ని నా చేతుల్లోకి విసిరేస్తూ అన్నాడు. "తీసుకోండి. మేం ఇక్కడ వున్నంతవరకు అద్దెకింద అది మీకు సరిపోతుంది"

తీసుకోనా? వద్దా?- వెనకనుంచి మా ఆవిడ కింట్లోని ఎర్రజీర నన్ను సూదిలా గుచ్చుకుంటోంది. తీసుకుని గుప్పిటనూ, కళ్ళనూ మూసుకుని వెనక్కు వచ్చేశాను.

ఆ రాత్రి మా ఆవిడ నా జుత్తులోకి వేళ్ళు పోనిచ్చి ప్రేమగా సవరిస్తూ "పాపం తలంటు పోసుకునిఎన్నాళ్ళైందో. రేపొద్దున తలంటనా, నలుగుపెట్టి" అన్నది గోముగా.

మర్నాటి ఉదయం నూతి దగ్గర నీళ్ళు తోడుకుంటున్నప్పుడు భైరవశాస్త్రి పెళ్లాం మెడలోవున్న పసుపుతాడు, ఉదయపు ఎండలో పసరిక పాములా మెరిసింది ప్రేమాగ్నిలో వాడిపోయిన రక్తవర్ణ అశోకంలా ఆమె నుదుటిబొట్టు జ్వలించింది. భైరవశాస్త్రి కిటికీ దగ్గరే టక్ చేసుకుని రెడీగా కూచునేవాడు.

ఆ బోర్డు చూసి ముందుగా ఓ కాలేజీ కుర్రవాడొచ్చాడు. భైరవశాస్త్రి అతని వివరా లడిగింతర్వాత ఆ లెక్కలూ, ఈ లెక్కలూ వేసి "ఈ సంవత్సరం నువ్వు పరీక్ష ప్యాసుకావు బ్రదర్!" అన్నాడు.

ఆ కుర్రవాడికి కోపం వచ్చింది.

"నీకేం తెలీదు. నేను ప్యాసవుతా!" అన్నాడు.

"నా జోస్యం తప్పదు!"

ఆ కాలేజికుర్రాడు భైరవశాస్త్రికి లాగి వో లెంపకాయ ఇచ్చాడు. విసవిసా అవతలకు వెళ్ళిపోయాడు. ఆ కుర్రవాడు వెళ్ళిపోయింతర్వాత, భైరవశాస్త్రి భార్య గబగబా అతని దగ్గరకు వచ్చింది. దిమ్మెరపోయిన అతని తలను తన వక్షానికి హత్తుకుంది. ఏదో చెప్పబోయి, చెప్పలేక తన చీర కొంగుతో తన మొహాన్నే దాచేసుకుంది.

మర్నాటి ప్రొద్దున వాళ్ళిద్దరూ వాళ్ళ వాటాలో కనిపించలేదు.

బయట బోర్డు మాత్రం అటాగేవుంది.

బోర్డు కట్టుకోకపోతే చిలకా గోరింకలా వున్న ఆ చిన్నవాళ్ళిద్దరూ అట్లా ఎగిరిపోయేవాళ్ళు కాదు. వెధవ బోర్డు, అచ్చిరాని బోర్డు, అశుభం బోర్డు.

"ఏం చేస్తున్నారండీ?" మా ఆవిడ కాఫీ గ్లాసుతో నా కోసం వెతుకుతోంది.

"ఇదిగో ఇక్కడున్నా. వీధిలో బోర్డు వూడదీసున్నా."

"ఆ బోర్డు అక్కడ వుంటే మీకేం అడ్డం వచ్చిందీ? పొద్దుటపూట కిటికీలోనుంచి ఎండ పడకుండా అది పనికిరావడం లేదూ?"

"వస్తోంది... వస్తోంది." కాఫీ చప్పరిస్తూ ఆ బోర్డు వూడదీసే పని మానుకుని సోఫాలో చతికిలపడ్డాను.

ఆవిడ లోపలకువెళ్ళిపోతూ తనలో తనే పెద్దగా అనుకుంటోంది. "బోర్డు నక్కడ తగిలించుకోవడం కోసమే వాళ్ళిద్దరూ వచ్చారు. వచ్చారు కాబట్టే నల్లపూసల గొలుసు మనకిచ్చారు. ఈమాత్రం కూశా అర్థమై చావదు మీకు. ఆ బోర్డు నిప్పుడు తీసికూచుని వూడదీయకపోతే ఏం పోయిందీ? మళ్ళీ ఏ చేతులు చూసేవాడో రావచ్చు కదా!"

చేతులు చూసేవాడు కాదు, చేతలు చెప్ప గలిగినవాడే ఈ సారి వచ్చాడు. మొహంనిండా కుంకుమ నదుకున్నాడు. మెడలో నాల్గయిదురికాల దండలు. చెవులకు ఎర్రరాళ్ళ దుద్దులు. ఎర్ర పట్టుబట్ట

కటుకున్నాడు. తాంబూల నిత్య చర్వణంతో పెదిమలు ఎర్రబారి వున్నాయి. కాళ్ళకు ఎర్రటి హవాయి స్లిప్పర్స్. వేళ్ళకు ఎర్రరాయితో దయ్యమంత వుంగరం. తలమీద జుట్టంతా ఎర్రరంగులోకి మారుతోంది. కళ్ళు ఎర్రగా, నిప్పుకణికలా మెరుస్తున్నాయి.

"నాకు ఆ ముందుగది వాక్కుటేచాలు చెల్లమ్మా. అద్దె మీ రడిగినంత!"

"ఇవ్వక యివ్వక మొదటిసారి భైరవ శాస్త్రి కిచ్చాం. అతనేమో నెత్తిన చెంగేసుకుని వెళ్ళిపోయాడు. అద్దెకున్నవాళ్ళు లక్షణంగా వుంటేనే మనకుకూడా జయంగా వుంటుంది అద్దెలకియ్యడానికి నాటా..."

నామాట పూర్తి కాకుండానే మా ఆవిడ తన తీర్పు నిచ్చేసింది. "బేషుగ్గా పనికి వస్తుంది. ఒకరికి చెడు అయింది వేరొకరికి మంచిది అవుతుంది ఇతనిదగ్గర ఆవాక్కుగదికే నూటయాభై వసూలుచేస్తాను ఆ అద్దె వో సంవత్సరం మనది కాదనుకుంటే పెద్దదానికి చేతులకు ఓ జత గాజులన్నా అమరుతాయి."


ఆమె "నూటయాభై" అంటే "అట్లాగే మీ ఇష్టం" అన్నాడు, రెండోసారి వచ్చిన ఆయన. బొడ్లో దోపుకున్న ఎర్రటి అల్లిక సంచీ తీసి అందులోనుంచి మడత పెట్టి వున్న మూడువందరూపాయలనోట్లులెక్కపెట్టిమా ఆవిడకు ఇచ్చాడు "ఇది ఎడ్వాన్సుగా మీ దగ్గర వుంచండి. నెలనెలా మీ రడిగినప్పుడు, కాదుకాదుమీకు కావలసినప్పుడు అద్దె ఇచ్చేస్తుంటాను."

"తమ పేరు...." మా ఆవిడ మొహంలో పౌర్ణమి వెన్నెల ప్రకాశిస్తోంది.

"సిద్ధాంతిగారూ అని పిలవండి. పూర్ణప్రజ్ఞ సిద్ధాంతిని. ద్రావిడదేశం నుంచి వచ్చిన శ్రోత్రియ కుటుంబం మాది. తరతరాలుగా కోనసీమలో కాపురం వుండి అక్కడ రానురానూ జ్యోతిష్యం మీదా, ప్రాచీన విద్యలమీదా గౌరవం తగ్గడం చూసి. ఇదిగో ఇట్లా దేశంమీదకు బయలుదేరవలసి వచ్చింది. మా ఆడవాళ్ళూ, పిల్లలూ ఈ వూళ్ళోనే మరోచోట వుంటున్నారు. మీ ఇల్లు సెంటర్లో వుందని, ఈ ముందు గది నాకు ఆఫీసుగా పని చేస్తుందని. ఇంట్లో పిల్లల రావణాగోల భరించలేక...."

అదృష్ట వశాత్తూ ఆయన వాక్ ప్రవాహానికి అంతరాయం కల్గిస్తూ ఇద్దరు ముసలివాళ్ళక్కడకు వచ్చారు. ఇద్దరూ నాకు బాగా తెలుసు. ఒకాయనకు డెబ్భయ్యైన వున్నాయ్. పళ్ళూ, కళ్ళూ, బాగానేవున్నా, కీళ్ళు సరిగా పనిచేయడం లేదు. రెండో ఆయనకు ఇంకో పదేళ్ళు పైనేవున్నాయి. శరీరం ముడతలు పడింది. కళ్ళు మసక


మీ ఆరోగ్యానికి అత్యవసరం



జాన్సన్

వాటర్ ఫిల్టర్

సోనో విజన్,

ఏలూరురోడ్డు, విజయవాడ-2.

Suvarna



పాస్ గ్యారంటీ — ఫెయిలయిన ఫీజు వాపసు

డైరక్ట్ **B.A; B.Com.,** (ఆంధ్రా యూనివర్సిటీ)

తెలుగు/ఇంగ్లీషు మీడియం పోస్టలు/ఓరలు కోచింగులు కలవు. వివరములకు Rs. 3/- M.O. చేయండి.

**H. O. విజయా ట్యుటోరియల్ కాలేజి,**

గూడూరు, నెల్లూరు జిల్లా

B. O. : 14/27, కమలానగర్, అనంతపూర్.



**ఋణం**

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలకై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి — ఫోన్ : 39613

**SUPREME CORPORATION (BANKERS)**

[illegible]-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో



**WANTED**

**1. BANKING & ACCOUNTANCY TRAINING**

| Posts | Qualification | No of Vacancies |
| --- | --- | --- |
| 1) Clerks, Cashiers Accountants | S.S.C. Passed to Degree | 1) 200 |
| 2) Junior Assistants Supervisors | | 2) 220 |

Age : 16-30 Training perid : 3 Months. Scholar ship Rs. 150/-

పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు వారి విద్యార్హతనుబట్టి ఉద్యోగములలో నియమింపబడి నెలకు 450/- to 680/- వరకు జీతమును పొందుదురు. ఉచిత హాస్టలు వసతులు గలవు.

Application and Prospectus కొరకు 25 పైసల స్టాంపు పంపి పొందవచ్చును.

N. B : శిక్షణ Postal మూలముగా కూడా కలదు.

I. A. T. T. COLLEGE, Koyambedu, Madras-600 107.

## వివాహ ప్రకటన

విడాకులు పొందిన యువకునకు (దొర కులము) అందమైన వధువు కావలెను. 5½ అ.లకు పైఎత్తు ఉండాలి. పూర్తి వివరాలు. ఫొటోలతో ఇంగ్లీషులో వ్రాయండి.

Mr. S. N. Rao,
P.o. Box 2320,
Riyadu- Saudi Arbia.

ఉచితము! ఉచితము!

## తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక పిపా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

## సర్ప [నైట్ పిల్స]

### (మదన కామేశ్వరి గులిగా)



బలక్షీనత, ఒళ్ళు బలక్షీణత, నిద్ర లేక బాధపడే వారు, చిన్నతనములో తెలియక చేసిన తప్పువల్ల మానసికంగా బాధ పడేవారు, జీవిత సుఖం లేనివారు, పిల్లలు లేనివారు. ఇంక అన్ని బలహీనతలు, మన సిద్ధ వైద్యముతో నయమవుతుంది. వెంటనే మా సిద్ధ సంజీవి అయిన "సర్ప" వాడండి.

30 మాత్రలు 25-00. 60 మాత్రలు 40-00 వి.పి.పి. చార్జీ 5-00. మందు కావలసినవారు ముందు డబ్బు పంపించి మందు పుచ్చుకోవలయును. 30 మాత్రలకు తక్కువ పంపము.

**Karthikeya Vaidyasalai,**
PALNI P.O. Pin 62460 1.
Phone 606.


లుగా వున్నాయి. అడుగులు తడబడుతున్నాయి. చేతి కర్ర వణుకుతోంది.

ఇద్దర్నీ తీసుకుని సిద్ధాంతిగారు గదిలోకి వెళ్ళారు దేముళ్ళ పటాలముందు వూదుకడ్డీలు వెలిగించి. ఒకటి రెండు ప్రార్థనా శ్లోకాలు చదివి. "ఊఁ చెప్పండి!" అన్నాడు కాలుమీద కాలు వేసుకుని కూచుని. ఎర్రని చిన్న డిబ్బాలో నుంచి ఎర్రని ముక్కుపొడిని రెండువేళ్ళతోనూ అందుకుంటూ.

"నా భార్య...." ఒక ముసలాయన అన్నాడు.

"ఊఁ!"

"మంచంలో వుంది నాకన్నా ముందే పసుపు కుంకుమలతో పోవాలని రోజూ అది దేవుడికి మొక్కుకుంటోంది. అది పోతే నన్ను చూసేవాళ్ళెవరూ వుండరు. పిల్లలెక్కడో దూరాభారంలో వున్నారు."

"అర్థమైంది అర్థమైంది!" సిద్ధాంతిగారు కాసేపు కళ్ళు మూసుకున్నారు. ఆ ముసలాయన చెయ్యి తీసుకుని. లైటు ఫోకస్‌చేసి అరచేతి రేఖల్ని పరిశీలించాడు. పుట్టిన తేదీ. నక్షత్రం. టైము అడిగి పాత బైండు పుస్తకాన్నొకదాన్ని రెఫర్ చేస్తూ లెక్కలు వేశాడు. ఆ తర్వాత పెద్దగా నవ్వాడు.

"మీది భలే జాతకం అండీ! ఇటువంటి జాతకం నూటికి కోటికి ఒక్కటుంటుంది".

ఆ ముసలాయన కళ్ళు మెరుస్తున్నాయి "అంతా మీది స్వయం ప్రతిభ ఎంత వాళ్ళని లెక్కచెయ్యరు. తలపెట్టుకు నెగ్గుకువచ్చారు. మీ ఆవిడ మీ మాట వినాల్సిందేతప్ప మీరుమాత్రం యెవరి మాటా వినే రకంకాదు. అవునా?"

ముసలాయన ముసిముసిగా నవ్వాడు. "ఇహ మీ రడిగిన ప్రశ్న. అటా జరుగుతుందని మీరు వూహించను కూడా వూహించలేరు. మీ ఆవిడ మంచంలో వుండదు"

"అయ్యో .... అయితే అది నాకన్నా ముందే పోతుందన్నమాట. ఓయి భగవంతుడా!"

"ఆగండిమరీ! నే చెప్పేది పూర్తిగా వినండీ ఆవిడకు ఆరోగ్యం కుదుటపడుతుంది. లేచి తన పనులు తాను చేసుకుంటుంది. తన పనులేకాదు. మీ పనులూచేసి పెడుతుంది. ఇదిగో ఈ రేఖ చూశారా. జెర్రిపోతులా ఎట్లా వుందో! ఇది ఆయుర్దాయం గీత అన్నమాట. మీకు ఇప్పుడిప్పుడే మారకయోగం లేదు భార్యా వియోగమూ కనబడడం లేదు. నాకేమనిపిస్తోందంటే...."

"ఏమనిపిస్తోందండీ?" ముసలాయన గొంతులో ధైర్యం గూడు కట్టుకుంటోంది.

"ఆవిడ మీ కన్నా ముందుగా పోదు. మీరూ ఆవిడకన్నా ముందుగా పోరు."

"అంటే?" ముసలాయన అర్థంకానట్టు బుర్ర గోక్కున్నాడు.

"ఇదరూ ఒక్కసారే పోతారు. అదీ ఇప్పుడు కాదు. వచ్చే సూర్యగ్రహణ సంవత్సరంలో!"

ముసలాయనకు ఏనుగెక్కినంత సంతోషం వేసింది. మరో ఆలోచన లేకుండా ఓ ఇరవై రూపాయల నోటు తీసి సిద్ధాంతిగారికిచ్చి నమస్కరించాడు.

"ఏవయ్యా! నన్నుండమంటావా. వెళ్ళిరమ్మంటావా?" మొదటి ముసలాయన రెండో ముసలాయనను అడిగాడు.

"నువ్వెందుకూ, వెళ్ళిరా! నాకు కాస్త ఆలస్యం అవుతుందిలే! సిద్ధాంతిగారూ నేనూ కాస్త వివరంగా మాట్లాడుకోవాలి."

"ఓరి నీ బండపడా! నా దగ్గరకూడా నీకు రహస్యాలేనా?" మొదటి ముసలాయన పెద్దగా నవ్వుతూ వెళ్ళిపోయాడు.

ఆయన వీధి మలుపు తిరగడం చూసి. రెండో ముసలాయన సిద్ధాంతిగారికి దగ్గరగా జరిగాడు. "చూడండీ! నాకు కరెక్టయిన ఆన్సరు కావాలి."

సిద్ధాంతిగారు జగద్రహస్య సిద్ధాంతం తెలిసినవాడిలా చిరునవ్వు నవ్వాడు.

"నా ఆన్సర్లన్నీ కరెక్టుగానే వుంటాయి. మీరు చెల్లించే ముడుపే సంతృప్తిగా వుండాలి."

ముసలాయన ఓ యాభై రూపాయల నోటు తీసి చేతిలో పట్టుకున్నాడు. "మూడే మూడు ప్రశ్నలడుగుతా. చెప్పగలిగితే ఇది మీదే!"

"అడగండి. చెప్పింతర్వాత అది నాదే!" సిద్ధాంతిగారు ప్రార్థనా శ్లోకం చదువుకున్నారు.

"మా అబ్బాయి నన్ను మళ్ళీ ఇంట్లోకి రానిస్తాడా. లేదా?"

"మీరిస్తానన్న ఆస్తిలో వాటా ఇచ్చెయ్యండి. నిక్షేపంగా రానిస్తాడు!"

"అసలు మా అబ్బాయి మనసు ఎందుకు విరిగింది నా మీద?"

"ఇంట్లో మీకూ, మీ కోడలుకూ మనస్పర్థలు రావడంవల్ల!"

"నాకు మంచిరోజులు ఎప్పుడు వస్తాయి?"

"శివాలయంలో అభిషేకం చేయించండి. కార్తీకంలో సోమవారాలుండండి. సంక్రాంతినాటికి మీకు సంతోషం కలుగుతుంది!"

ఆ ముసలాయన సిద్ధాంతిగారికి యాభై

రూపాయల నోటు ఇచ్చేశాడు. "మీరు చెప్పిన ఆన్సర్లు కరెక్టు." అంటూ సంతృప్తిగా వెళ్ళిపోయాడు చేతి ప్రభూతంగా. ఒక్క అరగంటలో సిద్ధాంతిగారి సంపాదన డెబ్భయ్ రూపాయలు. ఇటాగే రోజంతా ఆయనకోసం ఎవరో ఒకరు వస్తుంటే ఆయన సంపాదన వందల్లోనా?.. వేలల్లోనా?.... కాలభైరవశాస్త్రిని కాలేజీ కుర్రాడు చెంపదెబ్బ కొట్టి అవమానించాడు. ఈ సిద్ధాంతిగారిని. తల నెరిసిన ముసలివాళ్ళిద్దరు దక్షిణ పూర్వకంగా గౌరవించారు. ఏవిటీ ఆయన గొప్పదనం?

ఆయన గొప్పదనం ఏమిటో ఒకటి రెండు వారాల్లోనే సర్వత్రా వ్యాపించింది. ఏడుస్తూ గడపలోకి వచ్చినవాడు నవ్వుతూ గుమ్మందాటి బయటకు వెళుతున్నాడు. సిద్ధాంతిగారు ఎవ్వరికీ చెడు చెప్పడం లేదు అందరికీ ఏదో ఒక మంచి జరుగుతుందనే చెబుతున్నారు. ఎవ్వరినీ నొప్పించడంలేదు. అందరినీ మెప్పించి మరీ ముక్కు పిండుతున్నారు.

"నీకు ఇష్టమైన పువ్వేది?"

"ఒక అంకె చెప్పు."

సంఖ్యా శాస్త్రాన్ని. సాముద్రికాన్ని. జాతక చక్రాన్ని. ప్రశ్నా శాస్త్రాన్ని. ఆయన దేనినీ విడిచిపెట్టినట్టు కనపట్టం లేదు.

ఒక రోజు నేను ఆఫీసునుంచి ఇంటికి వచ్చేసరికల్లా, మా ఆవిడ ఆయనముందు కూచుని చెయ్యి చూపించుకుంటోంది.

"మీ పెద్దమ్మాయికి రేపు వైశాఖంలో సంబంధాలు వెతకండి చిన్నదాన్ని డాక్టరీ చదివించండి. మీ ఆయనచేత భాగ్యలక్ష్మి లాటరీ టిక్కెట్టు కొనిపించండి. అదృష్ట దేవత మీ తలుపుదగ్గర నిలబడి వెయిట్ చేస్తోంది."

"ఏవండీ! మీరూ మీచెయ్యి చూపించండీ మన సిద్ధాంతిగారికి, అందరూ ఇచ్చినంత మనం యివ్వక్కర్లేదన్నారు."

"కాఫీ తాగిం తర్వాత...." మెల్లగా అన్నాడు.

"ముందుచెయ్యి చూపించండి, ఆ తర్వాత కాఫీ తాగొచ్చు."

సిద్ధాంతిగారు నన్ను ఓ పువ్వు పేరు చెప్పమన్నారు.

నాకు గులాబీలంటే యిష్టం. కానీ మా ఆవిడకు సంపెంగలంటే యిష్టం. అందుకని.

"సంపెంగ" అన్నాను నీరసంగా.

"ఓ సంఖ్య చెప్పండి."

"ఒకటి" అనబోతున్నాను, "మరీ అంత చిన్న అంకె చెబుతారేమండీ? కాస్త పెద్ద అంకె చెప్పండి" మా ఆవిడ సలహా చెప్పింది గదమాయింపుగా.

"తొమ్మిది."

సిద్ధాంతిగారు ప్రశ్నలడిగే సైమెంతో నోట్ చేసుకున్నాడు. చేతిమీద రకరకాల రేఖల పొడవు కొలిచాడు. పుట్టిన తేదీ అడిగాడు. ఆ తర్వాత గొంతు సవరించుకుని "ఇంత అనుకూల దాంపత్యం ఒక్క సీతారాములదే సుమా!" అన్నాడు.

"మీ ఆవిడ మీ మాటకు ఎదురు చెప్పదు. ఆవిడ మాటంటే మీకెంతో గౌరవం."

"అదేం కాదులెండి" అన్నది మా ఆవిడ అంగీకరించీ, అంగీకరించకుండా.

"ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకోవాలని...."

"నేనే శతపోరాను. అప్పుడుగాని ఆయన చేయించుకోలేదు."

"లేకపోతే ఎంతో ఇబ్బంది అయ్యేది మీకు! ఈ పాత పెంకుటిల్లు స్థానంలో కొత్త డాబా వేసుకుంటారు, రెండేళ్ళు పోయింతర్వాత. కొంత కాలం క్రితం మీకు ఎంతో పెద్ద జబ్బు చేసింది."

"అవునండీ! నేనిహ బ్రతకనే అనుకున్నారు అంతా! పిలల అదృష్టం బావుండి...."

"ఇటుపైన మీకే అనారోగ్యమూ చేయదు. మీ ఇంటాయన్ను మాత్రం కాస్త జాగర్తగా చూసుకోండి. రిటైరయ్యింతర్వాత మనిషిలోనూ, మనసులోనూ బలం కొంత తగ్గేట్టు కనిపిస్తోంది."

ఇంతలో బయట వో రిక్షా ఆగింది. అందులోనుంచి నడివయస్సున్న వో ఆడమనిషి కిందకు దూకినట్టుగా దిగింది. గబగబా అంగలేస్తూ గదిలోకి వచ్చింది. సిద్ధాంతిగారు మా జాతకాలు చూడడం మధ్యలో ఆగిపోయింది.

ఆమె కళ్ళు నీళ్ళతో నిండి వున్నాయి. దుఃఖోద్వేగంతో ముక్కుపుటక ఎగిరెగిరి పడుతోంది. అదురుతున్న పెదవులను మునిపంట నొక్కి పెట్టింది.


"ఓ వారం క్రితం నువ్వు వచ్చి వెళ్ళావు కదూ?" అన్నారు సిద్ధాంతిగారు ఏదో జ్ఞాపకం తెచ్చుకున్నట్టుగా.

"అవును వచ్చివెళ్ళాను. అప్పుడు నువ్వేం చెప్పావ్ నాకు?"

"ఏం చెప్పాను?"

"మా ఆయనకు ప్రమోషన్ వస్తుందన్నావ్. కానీ.... కానీ.... ఆయనకు ఏక్సిడెంట్ అయింది."

సిద్ధాంతిగారు ఏం మాట్లాడలేదు. "మా పెద్దబ్బాయికి ఇంజనీరింగ్‌లో సీటు



## మీరూ కుట్టుపని నేర్వండి



వేలాదిమందికి నేర్పితిని. ప్రజలు, పత్రికా ప్రశంసలందిన నా పుస్తకాల్లో అనేకులు నేర్చిరి. క్లాసు, షర్టు, జాకెట్, ప్యాంటులతో 30 రకములు కత్తిరించి కుట్టేది 384 పేజీలు. 400 బొమ్మలు రు. 20/- కత్తిరింపులలో 160 ప్లాన్లు రు. 20/- తెలుగు. ఆర్డరుతో అడ్వాన్సు రు. 5/- పంపాలి. జి. పున్నారావు చౌదరి. మోపర్రు, తెనాలి తాలూకా.

## శుభవార్త

డాక్టర్లకు సాధ్యముకాక వదిలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్టు, బొల్లి, క్యాన్సరు సంతానంలేని వారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్సవలన సంపూర్ణ ఫలితము పొందగలరు. ఈ చికిత్స వలన దేహము లోని అన్నివ్యాధులు తొలగి పోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 4-00లు యం.ఓ. పంప వలయును.

మేనేజర్,
శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు P.O.,
విశాఖపట్టణము-17.


రావచ్చన్నావ్. కనీసం వెయిటింగ్ లిస్ట్‌లో నన్నాలేదు వాడిపేరు"

సిద్ధాంతిగారు తలదించుకున్నారు. మళ్ళీ ఆమే శరపరంపరగా మాట్లాడడం మొదలు పెట్టింది. "నువ్వు తియ్యగ మాట్లాడ్తావ్. డబ్బుకోసం మనుష్యుల ఆశల్తో ఆటలాడుకుంటావ్. మన స్తత్వం తెలిసినందువల్ల!" సిద్ధాంతిగారు తల ఎత్తి లేదు. "ఎం జరగటానికి అవకాశం వుందో అదే చెప్తావ్ అదేదో పెద్ద సంగతైనట్లు. నీకు బ్రతుకు తెరువు తెలుసు. డబ్బులు వసూలు చేసుకోవడం తెలుసు. శాస్త్రాల పేరు చెప్పి బ్రతికే దొంగ సిద్ధాంతులో నువ్వొకడివి!"

అనవలసినవీ. అనదల్చుకున్న నాలుగూ అని మళ్ళీ ఆమె ముక్తాయింపుగా అన్నది. "మొన్న నా దగ్గర అరవై రూపాయలు పుచ్చుకున్నావ్. అవి తిరిగి ఇచ్చేయ్!"

సిద్ధాంతిగారు తల ఎత్తారు "గోడకు వేసిన వెల్లా, జ్యోతిష్కుడికిచ్చిన డబ్బులూ మళ్ళా రావు. నేను చెప్పింది తప్పయితే ఇహ మళ్ళీ నా దగ్గరకు రాకు. వెళ్ళు వెళ్ళు."

ఆమె ఘొల్లుమంది. "మధ్య తరగతి మనుష్యులం మేము. ఏ పెద్ద గాలి వీచినా కొట్టుకుపోతాము. ఆయనకు యాక్సిడెంటయింది. రక్తం ఎక్కించాలన్నారు. డబ్బు కావాలి. నిన్నగాక మొన్న ఇచ్చాను నీకు అరవై రూపాయలు. మళ్ళీ ఇప్పుడు అర్జంటరంగా ఎక్కణ్ణుంచొస్తాయ్ మాకు? ఏం తాకట్టు పెటను? ఎవరి కాళ్ళు పట్టుకోను? ఎక్కడ బిచ్చం ఎత్తను? ఆయనను ఎట్లా కాపాడుకోను? ఏం చేయను?.. ఏం చేయను?..." ఆమె నిస్పృహాయంగా నెత్తిన ముసుగేసుకుని ఏడుస్తూ వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళిపోయింతర్వాత గదిగోడలు కూడా రోదిసున్నట్టుగా వాతావరణంలో ఒక శ్మశాన ప్రశాంతత వ్యాపించింది. వున్నటుండి మా ఆవిడ అన్నది:

"ఏవయ్యా సిద్ధాంతీ! రేపో ఎల్లుండో మా ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపో!"

సిద్ధాంతిగారు తెల్లబోయారు. "ఒక ఇల్లాలిని ఏడిపించావ్! అబద్ధాలు చెబుతూ పొట్ట పోషించుకుంటున్నావ్! ఎందర్ని యిట్లా నీ తీయనిమాటల్తో ఏడిపిస్తూ మోసపుచ్చుతున్నావో! నీ సంపాదనంతా మోసమేగదా! ఆ మోసం డబ్బు మాకొద్దు. అది తింటే మాకూ కన్నీళ్ళే మిగులుతాయి!"

మా ఆవిడ గబగబా వెళ్ళి మూడువందల రూపాయల నోట్లు తెచ్చి ఆతనిమీద విసిరేసింది. "రండి లోపలికి, కాఫీ అయినా తాగకుండా తగుదునమ్మా అంటూ చెయ్యి చూపించటానికి కూచున్నారు!" అంటూ నన్ను లోపలకు లాక్కెళ్ళింది. మర్నాటి ప్రొద్దున చూస్తే సిద్ధాంతిగారు గదిలో లేరు. గది బయట బోర్డు జీవనాటకాన్ని చూసి నవ్వుకొంటున్నట్లుగా అటూ ఇటూ లాడుతోంది.

"మీ గదిలో వున్న సిద్ధాంతిగారు ఆస్పత్రిలో చేరారంటగా?" పనిమనిషి పైడమ్మ మా ఆవిడతో అంటోంది.

"ఆస్పత్రిలో కాకపోతే నరకానికే పోమ్మను. నాకెందుకూ?" అంటోంది మా ఆవిడ విసుగ్గా. సిద్ధాంతిగారు ఆస్పత్రిలో చేరడమేవిటి? నాలో ఉత్సుకత ఎక్కువైంది. మా ఆవిడతో చెప్పకుండానే బయల్దేరాను. కొన్నికొన్ని విషయాలు ఆడవాళ్ళకు తెలీకుండా వుంచనే వాళ్ళను కట్టుకున్న మగవాళ్ళ జీవితాలు ప్రశాంతంగా వుంటాయి. ఆస్పత్రిలో ఒక బెడ్‌మీద వో యాభై ఏళ్ళ మగమనిషి పడుకునివున్నాడు. ఆ బెడ్ ప్రక్కన మరో బెడ్. ఆ బెడ్‌మీద సిద్ధాంతిగారు. సిద్ధాంతిగారి ఒంట్లోవున్న రక్తాన్ని బొట్టు బొట్టుగా ఒక సీసాలోకి ఎక్కిస్తున్నారు. కొంచెం ఎత్తులోవున్న ఓ సీసాలోనుంచి మెల్లమెల్లగా ఆ యాభై ఏళ్ళ మగమనిషిలోకి కొత్తరక్తం దిగుతోంది.

నన్నుచూసి సిద్ధాంతిగారు నవ్వారు. మెల్లగా లోకంఠంలో అన్నారు. "డబ్బు ఇవ్వక, రక్తమూ ఇవ్వకపోతే పాపం, ఆ కుటుంబం అన్యాయమైపోదూ?.." దూరంగా నిలబడివుంది ఆ మగమనిషి భార్య. చేతులెత్తి సిద్ధాంతిగారికి నమస్కరిసోంది.

"మా ఆవిడ మాటల్ని పట్టించుకోకండి. నయం కాగానే మళ్ళీ మా ఇంటికి వచ్చేయండి!"

సిద్ధాంతిగారి పెదవులపై అదే దరహాసం "అవసరం లేదండీ! నాకు నిజంగా జ్యోతిష్యం చెప్పడంరాదు. ఈ అవతారం ఇంతటితో చాలించి. బ్రాహ్మణ్నికదా. రేపట్నించి బ్రాహ్మణార్థాలు చెప్పుకుంటాను!"

"ఒకరి జాతకాలు చూడబోయిన నీ జాతకం ఇట్లా మారబోతున్నదా బ్రాహ్మణుడా!" అనుకున్నాను. అంతకన్నా నేనేం చేయగలను? వీధి కిటికీకి బోర్డు వుందికదా అని, నేను జాతకాలు చూడడం ప్రారంభించలేనుగదా.